# ఏఐతో వైద్య సేవలు

## ■ ఆరోగ్యశాఖపై సమీక్షలో సీఎం చంద్రబాబు

**అమరావతి-నవభూమిబ్యూరో:** వైద్య సేవల్లో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్(ఏఐ)సేవను సద్వినియోగం చేసుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం చంద్రబాబు సూచించారు. శనివారం ఉండవల్లిలోని తన నివాసంలో ఆరోగ్యశాఖపై ఆయన సమీక్ష నిర్వహించారు. వైద్య ఆరోగ్యశాఖను గాడిన పెట్టి, పేదలకు నాణ్యమైన వైద్యం అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. రాష్ట్రంలో అందరికీ మెరుగైన, నాణ్యమైన వైద్యం అందించే దిశగా చర్యలు తీసుకుంటోందని చెప్పారు. ప్రివెంటివ్ హెల్త్ కేర్‌పై వైద్య ఆరోగ్యశాఖ దృష్టిపెట్టాలని సూచించారు. వైద్యశాఖలో పేరుకుపోయిన సమస్యలు, తీసుకురానున్న సంస్కరణలపై చర్చించారు. ఈ సందర్భంగా పలు కీలక ప్రతిపాదనలకు సీఎం ఆమోదం తెలిపారు. అనారోగ్య సమస్య ఉన్న ప్రతి ఒక్కరూ ఆసుపత్రికి వచ్చే అవసరం లేకుండా, సాంకేతికత ద్వారా వైద్య సాయం పొందే పరిస్థితి తీసుకురావాలని సూచించారు. ప్రజల హెల్త్ రిపోర్టులు రూపొందించడం, ప్రభుత్వ పరంగా ఆరోగ్య పరీక్షలు చేసి హెల్త్‌కార్డు ఇచ్చే విధానాలను అమలు చేయడం ద్వారా మంచి ఫలితాలు వస్తాయన్నారు. 104 సర్వీసుల ద్వారా రక్త పరీక్షలు సహా పలు టెస్టులు చేసి ప్రజల ఆరోగ్య పరిస్థితులు తెలుసుకునే విధంగా పైలట్ ప్రాజెక్టు ప్రారంభించాలని ఆదేశించారు. ఎన్టీఆర్ వైద్యసేవ ద్వారా 1.43 కోట్ల కుటుంబాలకు చెందిన 4.30 కోట్ల మందికి ఉచిత వైద్య సేవలు అందుతున్నాయి.

ఎన్టీఆర్ వైద్యసేవలో 3,257 రకాల జబ్బులకు ఉచితంగా వైద్యం అందిస్తున్నారు. ఏడాదికి ఒక్కో కుటుంబానికి రూ.25లక్షల మేర హెల్త్ కవరేజ్ ఉంటుంది. ట్రస్ట్ పద్ధతిలో ప్రస్తుతం ఎన్టీఆర్ వైద్యసేవ కార్యక్రమం నిర్వహిస్తుండగా, ఈ కార్యక్రమాన్ని బీమా విధానంలో తీసుకొచ్చే అంశంపై చర్చించారు. ఆరోగ్య బీమా విధానం వల్ల మరింత మెరుగ్గా, నాణ్యమైన సేవలు అందించే అవకాశం ఉంటుందని అధికారులు వివరించారు. రాష్ట్రాన్ని రెండు యూనిట్లుగా విభజించి బీమా విధానాన్ని ప్రారంభించాలని సీఎం చెప్పారు. పబ్లిక్, ప్రైవేటు సెక్టార్‌లోని బీమా కంపెనీల ద్వారా ఈ కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించారు. ప్రతి మండలంలో జనఔషధి మందుల షాపులను ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు.

108 సర్వీసు సిబ్బందికి జీతంతో పాటు అదనంగా రూ.4వేలు ఇవ్వాలని సీఎం నిర్ణయించారు. వైసీపీ ప్రభుత్వం దీనిని రూ.2వేలకు కుదించిందని విమర్శించారు.






### వైసీపీ ఆడుతున్న నాటకాలు

# ఇప్పటికైనా ఆపాలి

- ◆ అసలు విషయాలు తెలిస్తే.. ప్రజలు మిమ్మల్ని మరింత ఛీ కొడుతారు
- ◆ వైసీపీ విద్యుత్ ఛార్జీల పోరుబాటపై ఎమ్మెల్యే దగ్గుపాటి ఆగ్రహం
- ◆ అర్బన్ కార్యాలయంలో ఎమ్మెల్యే దగ్గుపాటి మీడియా సమావేశం

**అనంతపురము-సెప్టెంబర్ 28 నవభూమి** మిగులు విద్యుత్ ఉన్న రాష్ట్రంలో అధికారం చేపట్టి వ్యవస్థల్ని మొత్తం భ్రష్టు పట్టించి.. ఇప్పుడు విద్యుత్ ఛార్జీలు పెంచారంటూ జగన్ నాటకాలు ఆడుతున్నారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతపురం నగరంలోని అర్బన్ టీడీపీ కార్యాలయంలో టిడిపి నాయకులతో కలిసి మీడియాతో మాట్లాడారు. జగన్ అవినీతి వలన ఏపీ ప్రజలపై పడిన విద్యుత్ భారాలు లక్షా 29వేల కోట్లు అని తెలిపారు. 2014లో చంద్రబాబు పాలన ప్రారంభమయ్యే నాటికి 22.5మిలియన్ యూనిట్ల లోటుతో విద్యుత్ ఉండేదని.. అలాంటి పరిస్థితుల్లో మిగిలు విద్యుత్ ఉండేలా చంద్రబాబు చేశారన్నారు. 2019లో మిగులు విద్యుత్ ఉన్న చోట జగన్ రెడ్డి అవినీతి, కక్షసాధింపు విధానాలతో విద్యుత్ రంగం మొత్తం దెబ్బతినేలా చేశారని దగ్గుపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. వాస్తవంగా వైసీపీకి మొదటి నుంచి కూడా నిజాలు అలవాటు లేదని.. ఆ పార్టీ అధ్యక్షుడు జగన్ మోసాలు చేయడంలో, వంచించడంలో దిట్ట అని అన్నారు. 2019లో మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి.. ఆ తర్వాత ప్రజల్ని ఏ విధంగా మోసం చేశాడో అందరూ చూశారన్నారు. విద్యుత్ ఛార్జీలు విషయంలో ఇప్పుడు మాట్లాడుతున్న వైసీపీ నాయకులంతా మీ హయాంలో ఏం జరిగిందో ఒకసారి తెలుసుకోవాలన్నారు. వినియోగదారులపై నేరుగా వేసింది, విద్యుత్ సంస్థలపై పడ్డ భారం, ఇంకా అప్పులు, వడ్డీలు అన్నీ కలిపితే లక్షా 29వేల కోట్లు ఉందన్నారు. దీని వలనే ఇప్పుడు కష్టాలు మొదలయ్యాయన్నారు. గత 5 ఏళ్లలో 10 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై 32 వేల కోట్లు నేరుగా భారం మోపారన్నారు. జగన్ రెడ్డి పాలనలో మైలవరం సోలార్ ప్లాంట్లపై దాడిచేసి ధ్వంసం చేశారని.. చట్టవిరుద్ధంగా పీపీఏలను రద్దు చేయడం వల్ల 7 వేల మెగావాట్లు తక్కువ రేటుకు వచ్చే విద్యుత్ ఉత్పత్తి కోల్పోవల్సి వచ్చిందన్నారు. అలా కాకుండా వారిని ప్రోత్సహించి ఉంటే వారి అనుభవంతో మరో 10 వేల మెగా వాట్ల ప్లాంట్లను ఈపాటికే ఉత్పత్తిలోకి వచ్చి ఉండేదన్నారు. ఇలా చెబుతూ పోతే జగన్ చేసిన పాపాలు ?ఒకటి రెండు కాదని.. మొత్తం అన్ని చోట్ల వేలు పెట్టి.. సర్వనాశనం చేశాడని దగ్గుపాటి ధ్వజమెత్తారు. వాస్తవంగా ఇప్పుడు పెంచామంటున్న ఛార్జీల ప్రతిపాదన జగన్ హయాంలోనే చేసిందేనని.. ఈ రోజు రాష్ట్రంలో ఎవరున్నా ఈ పరిస్థితి తప్పేది కాదన్నారు. ఇవన్నీ జగన్ కు తెలియక కాదని.. కూటమి ప్రభుత్వంపై నిందలు మోపాలని.. ప్రజల్లో మా ప్రతిష్ట దెబ్బతీయాలనే ఈ పోరుబాట నాటకాలు ఆడుతున్నారన్నారు. ప్రజలు వాస్తవాలు తెలుసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. దారి తప్పిన వ్యవస్థల్ని చంద్రబాబు మళ్లీ గాడిలో పెడుతున్నారని.. వచ్చే ఏడాది కచ్చితంగా విద్యుత్ సమస్యల్ని అధిగమించి ప్రజలపై భారం లేకుండా చూస్తారని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శులు బుగ్గయ్య చౌదరి, రాయల్ మురళి, పద్మశాలి ఫెడరేషన్ అండ్ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీ నరసింహులు, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ పి ఎల్ ఎన్ మూర్తి, రజక కార్పొరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, టిడిపి నాయకులు బండి కాశీ విశ్వనాథ్, రామలింగ తదితరులు పాల్గొన్నారు.




### ఘనంగా భారతీయ జాతీయ కాంగ్రెస్

# స్థాపన దినోత్సవం



**దెందులూరు డిసెంబర్ 28 నవభూమి** దేశంలో బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీని స్థాపించారని ఇప్పటికి ఎప్పటికీ దేశానికి దశ దిశ నిర్దేశించేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి కన్వీనర్ ఆలపాటి నరసింహామూర్తి అన్నారు. శనివారం దెందులూరు నియోజకవర్గం పెదవేగి మండలం మందూరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారతీయ జాతీయ కాంగ్రెస్ స్థాపన దినోత్సవం కార్యక్రమాన్ని దెందులూరు నియోజకవర్గం కాంగ్రెస్ అధ్యక్షులు ఆలపాటి చౌదరి తో కలిసి నియోజకవర్గ కన్వీనర్ ఆలపాటి నరసింహామూర్తి నిర్వహించారు. రాబోయే కాలంలో ఆంధ్రప్రదేశ్లో కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని కాంగ్రెస్ పార్టీతోనే ప్రత్యేక హోదా తో పాటు అన్ని అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయని ఆలపాటి నరసింహామూర్తి ఆశాభావం వ్యక్తం చేశారు

# జగన్ అవినీతి పాలనే

## విద్యుత్తు చార్జీల పెంపునకు కారణం



# దెందులూరులో జాతీయ ఉపాధిహామీ పథకంపై సోషల్ ఆడిట్

## రూ 30 కోట్లకు మండలంలో జరిగిన పనులపై సోషల్ ఆడిట్



**దెందులూరు డిసెంబర్ 28 నవభూమి** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం పనులను నిర్వహించే ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్లు ఎప్పటికప్పుడు రికార్డులను సక్రమంగా నిర్వహించి బాధ్యతగా పనులు చేయించాలని నిర్లక్ష్యంగా వహించే వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని దెందులూరు మండల ఉపాధి హామీ పథకం తనిఖీ పబ్లిక్ ఫారం అధికారి దామోదర్. విజిలెన్స్ అధికారి పురుషోత్తం అన్నారు. శనివారం దెందులూరు ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో దెందులూరు మండలం ఎంపీడీవో శ్రీదేవి. జాతీయ ఉపాధి పథకం ఏపీవో దశరథరాంజీ ఆధ్వర్యంలో మండలంలోని 17 పంచాయతీల్లో 2023 -2024 ఆర్థిక సంవత్సరానికి గాను దెందులూరు మండలం లో మెటీరియల్ కాంపొండ్ కింద సిసి రోడ్లు సచివాలయాల నిర్మించిన నాలుగు కోట్లకు. మరియు కూలీలకు వేతనాల రూపంలో ఇచ్చిన 23 కోట్లు మొత్తం ఏడు కోట్లకు సోషల్ ఆడిట్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో ఎక్కువగా దెందులూరు గోపన్నపాలెం మేదినరావుపాలెం కొవ్వలి .చల్ల చింతలపూడి గ్రామాల్లో అసలు ఇంకుడు గుంతలు లేకుండానే ఇంకుడు గుంటలు ఉన్నట్లు చూపించినట్లు పలు తేడాలను గుర్తించడం జరిగిందని తేడాలు జరిగిన సంబంధిత గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ ల పై రికవరీ కింద చర్యలు తీసుకోవడం జరుగుతుందని విజిలెన్స్ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపదామీ పథకం టి ఏ లు ఫాతిమా. శ్రావణ్. పలువురు టి ఏ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్లు ఉన్నారు

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**ఉప్పలగుప్తం-నవభూమి:** సరిపల్లి లో గ్రేస్ అఫ్ గాడ్ మినిస్ట్రీస్ వారి ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి, ఈ కార్యక్రమం లో దైవ్య జనులు పాస్టర్ టైటస్ బాబు , స్థానిక సర్పంచ్ శ్రీమతి గెడ్డం స్వరూప సురేష్ బాబు గారు చే నూతన సంవత్సర కలెండరు ఆవిష్కరణ చేశారు, ఈ కార్యక్రమం లో శ్రీ జి. సంపదరావు జడ్పీటీసీ,పాస్టర్ జాను, బాలరాజు, సుగుణమ్మ,గ్రామస్తులు, విశ్వాసులు పాల్గొన్నారు

# సంప్రదాయలకు పుట్టినిల్లు దెందులూరులో ధనుర్మాస పూజలు

**దెందులూరు . డిసెంబర్ 28 నవభూమి** హిందూ సంప్రదాయాలకు పెట్టింది పేరుగా దక్షిణ కాశీగా పేరుపొందిన దెందులూరు గ్రామంలో నో దెందులూరు శ్రీ విష్ణు ఆలయంలో ధనుర్మాసం సందర్భంగా శనివారం భక్తులు స్వామి వారికి ప్రత్యేక పూజలు అలంకరణలు నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున సంప్రదాయ దుస్తులను ధరించి స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ ప్రదక్షిణలు నిర్వహించి స్వామివారిని దర్శించుకుని సాముహిక దీపారాధన నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదాలను మహిళ భక్తులకు పంపిణీ చేశారు.



## గోదావరి కాలువ పనులు వెంటనే చేయకపోతే

# కాంట్రాక్ట్ రద్దు చేయిస్తాం

- ఆఖరి రైతు వరకు సాగునీటిని అందించేలా చర్యలు తీసుకుంటాం
- డీసీ చైర్మన్ రాంబాబుతో ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగార్జున వెల్లడి

**దెందులూరు డిసెంబర్ 28 నవభూమి** ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా రైతులకు సాగునీటి సమస్యలు లేకుండా ఆఖరి చివరి రైతు వరకు పంట పొలాలకు అందించే విధంగా చర్యలు తీసుకుంటామని గోదావరి కాలువ ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ డివిజన్ ఇంజనీర్ పి. నాగార్జున అన్నారు. శనివారం దెందులూరు మండలం గుండుగోలను సెక్షన్ కార్యాలయంలో ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగార్జున ఏఈ సుబ్రహ్మణ్యం. మల్కాపురం సాగునీటి వినియోగదారుల సంఘం డిసి చైర్మన్ వెలమాటి రామచంద్ర ప్రసాద్ (రాంబాబు) సత్యనారాయణపురం సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు పర్వతనేని రంగారావు లతో కలిసి మే నెల 2024లో పూళ్ల నుండి గుండుగోలను వరకు రూ 28 లక్షల రూపాయలతో గుర్రపు డెక్క తొలగింపు పనులు పూర్తి చేయకపోవడంతో కాంట్రాక్టర్ పై ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి నాగార్జున ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు ఇబ్బంది లేకుండా సాగునీరు చివర రైతు వరకు వెళ్లే విధంగా త్వరితగతిన కాలవలో గుర్రపు డెక్కన్ తొలగించాలని లేకపోతే కాంట్రాక్టర్ రద్దుచేసి సాగునీటి వినియోగదారులకు కాంట్రాక్టు బాధ్యతను అప్పగిస్తామని అన్నారు. అనంతరం సత్యనారాయణపురం దెందులూరు మల్కాపురం కాలవద్ద గుర్రపు డెక్కన్ కాల్వ నీటిని డిసి చైర్మన్ వెలమాటి రాంబాబు. సాగునీటి వినియోగదారు సంఘం అధ్యక్షులు పర్వతనేని రంగారావు తో కలిసి వారు పరిశీలించారు వారి వెంట టిడిపి నేత కసుకుర్తి రామకృష్ణ. మాజీ ఎంపీపీ సిరిబత్తిన కొండబాబు. సాగునీటి వినియోగదారు సంఘం అధ్యక్షులు ఉన్నారు





# జగన్ అవినీతి పాలనే

## విద్యుత్తు చార్జీల పెంపునకు కారణం : ఎమ్మెల్యే కొత్తపేట

**కొత్తపేట డిసెంబర్ 28(నవభూమి విలేఖరి):** మాజీ ముఖ్యమంత్రి జగన్ అవినీతి పాలనే ప్రస్తుత విద్యుత్తు చార్జీల పెంపుకు కారణమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. శనివారం వాడపాలెం కార్యాలయంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఎమ్మెల్యే సత్యానందరావు మాట్లాడుతూ జగన్ అవినీతి అరాచక పాలనతో రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలను నాశనం చేసినట్టే విద్యుత్తు వ్యవస్థను కూడా నాశనం చేసాడని అన్నారు. 2014 నుంచి 2019 వరకు టిడిపి పాలనలో ఆంధ్రప్రదేశ్ మిగులు విద్యుత్ రాష్ట్రంగా ఉందని ఆయన తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో పవర్ పర్చేజ్ అగ్రిమెంట్ ద్వారా 25 ఏళ్ళ వరకు యూనిట్ విద్యుత్తు రూ. 4.86లు ధరకు సరఫరా చేసేలా ఒప్పందం కుదుర్చుకుంటే, జగన్ అవినీతి కోసం ఆ ఒప్పందాలను రద్దు చేసి, ఎక్కువ ధరకు విద్యుత్తును కొనుగోలు చేసి, ఆ భారాన్ని ప్రజలపై మోపాడని అన్నారు.జగన్ ప్రభుత్వ హయాంలో ఎనిమిది సార్లు విద్యుత్ చార్జీలు పెంచారని గుర్తు చేశారు.2019 నుంచి 24 వరకు ప్రజలపై రూ.32 వేల 166 కోట్లు విద్యుత్తు చార్జీల భారం పడిందన్నారు.విద్యుత్తు సంస్థలపై అదనంగా రూ. 49 వేల 596 కోట్లు అప్పులు పెరిగాయని తెలిపారు.2024 నాటికి విద్యుత్‌శాఖకు రూ.1.29 లక్షల కోట్లు నష్టం మిగిలిందని ఎమ్మెల్యే తెలిపారు.జగన్ అవినీతి అసమర్ధతతో వీ టీ పీ ఎస్,కృష్ణపట్నం ధర్మత్ ప్లాంటు ఏర్పాటులో జాప్యంతో రూ.12 వేల 818 కోట్లు నష్టం వాటిల్లిందన్నారు.పోలవరం హైడ్రా ఎలక్ట్రిక్ ప్రాజెక్ట్ జాప్యంతో రూ. 4 వేల 737 కోట్లు నష్టం జరిగిందన్నారు. స్వల్పకాలిక విద్యుత్తు కొనుగోళ్లు వల్ల రూ. 2 వేల 691 కోట్లు నష్టం అని, ఏడాదికి 7 వేల మెగావాట్ల సోలార్ పవర్ కి రూ. 3 వందల 85 కోట్లు నష్టం వచ్చిందన్నారు. అప్పులపై వడ్డీ భారం రూ.10 వేల 892 కోట్లు కూడా నష్టమే అన్నారు.ఏపీ డిస్కంలు,ఏపీపిడీసిఎల్ నిర్వహణ వైఫల్యంతో రూ 9 వేల 618 కోట్లు నష్టం వాటిల్లిందని,జెన్ కో విద్యుత్ ప్లాంట్ లో విద్యుత్ ఉత్పత్తి తగ్గించడం వల్ల రూ.3 వేల 135 కోట్లు నష్టం వాటిల్లిందని ఎమ్మెల్యే వివరించారు. అవినీతి చేసి ఆ పాపాన్ని జనం నెత్తిన వేసిన జగన్, నేడు కూటమి ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును నిందించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ...గిల్లి జోల పాడిన చందాన జగన్ రెడ్డి మాటలున్నాయన్నారు.రోడ్డెక్కి అరిచి గోల చేసినా,ధర్నాలు చేసినా విద్యుత్ చార్జీలు భారం జగన్ పాపమే అని ప్రజలు ప్రజలకు తెలుసునని ఎమ్మెల్యే అన్నారు.ఈ సమావేశంలో కంఠంశెట్టి శ్రీనివాస్,ముత్యాల బాబ్జీ,పల్లి కుమార్ రాజా(ఏసు),పెచ్చెట్టి చిన్నారావు,బీర ఇసాక్,బండారు వీరబాబు,నాగిరెడ్డి సత్యనారాయణ, దూనబోయిన నారాయణ,ఐరెడ్డి రామారావు,సురవరపు రాంపండు తదితరులు పాల్గొన్నారు.



# జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మను కలిసిన సీఈవో రామచంద్రారెడ్డి



**అనంతపురం డిసెంబర్ 28 నవభూమి** :ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ ని వారి ఛాంబర్ నందు, ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారిగా నూతనంగా నియమితులైన ఆర్. రామచంద్ర రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందజేసి భాద్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ, జిల్లా అభివృద్ధికి ప్రజా సంక్షేమానికి ప్రజలతో, ప్రజా ప్రతినిధులతో సమన్వయంగా కలిసి కట్టుగా పనిచేయాలని దిశా నిర్దేశం చేస్తూ, వారికి పుష్పగుచ్ఛంతో అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ ఉపముఖ్య కార్యనిర్వహణ అధికారి వెంకట సుబ్బయ్య పాల్గొన్నారు.

# రైతు దేశానికి వెన్నెముక లాంటివాడు

## అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ



**అనంతపురం డిసెంబర్ 28 నవభూమి** అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గం గుమ్మగుట్ట మండలంలోని భైరవాణి తిప్ప ప్రాజెక్ట్ ఆయకట్టు రైతుల సమావేశంలో ప్రభుత్వ విప్, రాయదుర్గం శాసన సభ్యులు కాలవ శ్రీనివాసులు , కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు తో కలిసి పాల్గొన్నాను. ఈ సందర్భంగా భైరవాణి తిప్ప ప్రాజెక్ట్‌లోకి 6.48 లక్షల చేప పిల్లలను వదిలి, కుడి మరియు ఏడుమ కాలువలకు గేట్లు ఎత్తి నీటిని విడుదల చేయడం జరిగింది. ఇది స్థానిక రైతులకు , ఆయకట్టుకు నీటి అవసరాలను తీర్చడంలో పెద్ద కృషి చేస్తుంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కూటమి నాయకులు, కార్యకర్తలతో పాటు రైతుల సంతోషం చూసి నాకు ఎంతో ఆనందం కలిగింది. ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ భారతదేశానికి రైతు వెన్నెముక లాంటివారని రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని అంబిఖా స్పష్టం చేశారు. త్వరలో కూటమి ప్రభుత్వం రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాన్న స్ఫూర్తితోనే ఫౌండేషన్

**యర్ర గొండ పాలెం డిశంబర్28నవభూమి** పుల్లలచెరువు మండలం అక్క పాలెం గ్రామం నందు బందెల లూథర్ న్యూఅపొస్తలసహవాసం తో కలసి పరిచర్య చేసి అనేక మందికి సువార్తను వినిపించడం జరిగింది. పలు సేవ కార్యక్రమలు చేసినారు. ప్రభు పిలుపు మేరకు పరమ చేరిన్నారు. తనతరం వీరి జ్ఞాపకార్థం తన కుమారులు బందెల లూథర్ మెమోరియల్ ఫౌండేషన్ నిర్వహించి ప్రతి సంవత్సరం నూతన క్యాలెండర్ పంపిణి చేస్తారు అందులో భాగంగా యర్ర గొండ పాలెం ఎమ్మెల్యే తాటి పర్తి చంద్రశేఖర్ నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు. పేదలకు వస్త్రాలు. యూతకు టీ. షర్ట్స్ పంపినిచ్చేసిన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ లింగయ్యకోశాధికారి నరసింహారావు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు



### రైతులు, విద్యుత్ గురించి మాట్లాడే

# నైతిక హక్కు వైసీపీకి లేదు

- 1లక్షా 29వేల కోట్లు మీ హయాంలో ప్రజలపై భారం మోపారు
- మీరు చేసిన పాపాలన్నీ.. ప్రజలకు శాపాలుగా మారుతున్నాయి
- 6నెలల్లోనే రైతులకు ఎంత మంచి చేశామన్నది వారినే అడగండి
- వైసీపీ నిరసనలపై రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం




**అనంతపురం బ్యూరో డిసెంబర్ 28 నవభూమి** అధికారంలో ఉండగా రైతుల గురించి ఏమాత్రం పట్టించుకోకుండా.. విద్యుత్ రంగాన్ని సర్వ నాశనం చేసిన వైసీపీ అధినేత జగన్ ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. విద్యుత్ ఛార్జీలపై వైసీపీ శుక్రవారం నిర్వహించిన నిరసనలపై ఆమె తీవ్రంగా స్పందించారు. రామగిరి మండలం వెంకటాపురంలోని క్యాంప్ కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. వైసీపీ నాయకులు చేపట్టిన నిరసన ఒక ఫ్లాప్ షోను తలపించిందని.. ప్రజల నుంచే కాకుండా సొంత పార్టీ నాయకులు కూడా ఈ నిరసనను పట్టించుకోలేదన్నారు. వాస్తవంగా వైసీపీ అధ్యక్షుడు జగన్ కి గానీ, ఆ పార్టీ నాయకులకు గానీ విద్యుత్ ఛార్జీల గురించి మాట్లాడే నైతికత లేదని సునీత అన్నారు. వైసీపీ హయాంలో సీఎం హెూదాలో పెంచిన విద్యుత్తు చార్జీలను నిరసిస్తూ వారే నిరసనకు పిలుపునిచ్చారన్నారు. అసలు చంద్రబాబు నాయకత్వంలోని ఈ ప్రభుత్వానికి విద్యుత్తు చార్జీలు పెంచే ఆలోచన, అవసరం రెండు లేవన్నారు. 2019 నుంచి జగన్ ప్రభుత్వం ప్రజలపై 35వేల కోట్ల రూపాయల భారాన్ని వేసిందన్నారు. అంతేకాకుండా 1లక్ష 20వేల కోట్ల నష్టాల్లోకి విద్యుత్తు రంగాన్ని తోసేసిందన్నారు. గుట్టుచప్పుడు కాకుండా ఈఆర్‌సీకి ట్రూఅప్, ఇంధన సర్దుబాటు ప్రతిపాదనలను జగన్ పంపారన్నారు. ఈ ప్రతిపాదనలు వచ్చిన 90 రోజుల్లోనే ట్రూఅప్, ఇంధన సర్దుబాటు చార్జీలపై నిర్ణయం తీసుకోవాల్సిన ఈఆర్‌సీ... ఎన్నికల దాకా ఆపారన్నారు. వాస్తవ పరిస్థితులు ఇలా ఉంటే.. కూటమి ప్రభుత్వమే విద్యుత్ ఛార్జీలను పెంచిందని దుష్ప్రచారం చేస్తూ రోడ్డెక్కడం సిగ్గుచేటన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికలకు ముందు విద్యుత్ ఛార్జీలు పెంచమని చెప్పారని.. దానికి ఇప్పటికీ ఆయన కట్టుబడి ఉన్నారని.. మీరు చేసిన పాపాలే ప్రజల్ని వెంటాడుతున్నాయని ఆమె వ్యాఖ్యానించారు. మరోవైపు రైతులపై ప్రేమ ఉన్నట్టు వైసీపీ నాయకులు చేస్తున్న నాటకాలు చూస్తే సినీ నటులు కూడా పనికి రారన్నారు. గత ఐదేళ్లలో ఏ రోజైనా రైతుల గురించి ఆలోచించిన పాపాన పోని నాయకులు ఇప్పుడు రోడ్డెక్కి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే రైతులకు ఎన్ని రకాలుగా మేలు చేశామో ఒక్కసారి వారినే అడిగితే తెలుస్తుందన్నారు. గత వారంలో ఒక్క రాప్తాడు నియోజకవర్గంలోనే చెన్నేకొత్తపల్లి, కనగానపల్లి, రామగిరి మండలాల్లోని 60మంది రైతులకు 60లక్షల డ్రిప్, స్ప్రింక్లర్లు ఇచ్చామన్నారు. మరో 8వందల మందికి పైగా రైతులకు సుమారు 8కోట్ల విలువ చేసే పరికరాలు త్వరలో ఇస్తామన్నారు. రైతులకు సబ్సిడీపై యంత్ర పరికరాలు ఇస్తున్నట్టు తెలిపారు. ఇదే విధంగా ఆత్మకూరు, రాప్తాడు, అనంతపురం రూరల్ మండలాల్లో కూడా ఇస్తామన్నారు. వాస్తవాలు ఇలా ఉంటే కూటమి ప్రభుత్వం రైతులకు ఏం చేసిందని వైసీపీ కర పత్రిక(సాక్షి) దుష్ప్రచారం చేస్తోందన్నారు. పింఛన్ వెయ్యి రూపాయలు పెంచుతామని చెప్పామని.. అధికారంలోకి వచ్చిన తొలి నెల నుంచి వెయ్యి రూపాయిలు పెంచి లబ్ధిదారుల ఇంటి వద్దకే అందిస్తున్నామన్నారు. మీరు అదే వెయ్యి పెంచడానికి ఐదేళ్ల సమయం తీసుకున్నారన్నారు. మేము చెప్పిన ప్రతిహామీని నెరవేరుస్తున్నామని.. ఇప్పటికైనా వైసీపీ నాయకులు, వారి కర పత్రిక విష ప్రచారం మానుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని.. ఎమ్మెల్యే పరిటాల సునీత హెచ్చరించారు.

# పల్లె నూతన ఇంటి నిర్మాణం ఎంతో అద్భుతం

- నూతన ఇంటి నిర్మాణంపై మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కుమారుడు
- పల్లెవెంకటకృష్ణకిషోర్‌రెడ్డిని ప్రశంసించిన ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు,ఇతర వర్గాలు

**అనంతపురం డిసెంబర్ 28 నవభూమి** పల్లె నూతన గృహ ప్రవేశం సందర్భంగా మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, పల్లె సింధూర రెడ్డి,పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి దంపతులకు ఎమ్మెల్యేలు దగ్గుపాటి ,అమిలినేని సురేంద్ర బాబు, ఎంపీ పార్థసారథి,ఇతర ప్రజాప్రతినిధులు,మీడియా ప్రతినిధులు ,ఇతర ప్రభుత్వ అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు గృహప్రవేశ కార్యక్రమం సందర్భంగా శనివారం పల్లె కుటుంబ సభ్యులను మర్యాద పూర్వకంగా కలిశారునిన్నటి రోజు అట్టహాసంగా మాజీ మంత్రి పల్లె గృహ ప్రవేశ కార్యక్రమంఇవాళ పల్లె నూతన ఇంటికి వెళ్లిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి నీ అభినందించి ఇంటి నిర్మాణం ఎంతో అద్భుతంగా ఉందని ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్యేలు, ఎంపీ, ఇతర ప్రజాప్రతినిధులు,అధికారులు పల్లె కుటుంబ సభ్యులను ఎంతో ప్రశంసించారు. ఎమ్మెల్యే సింధూర రెడ్డి ,పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి దంపతులను మర్యాద పూర్వకంగా కలిసి నూతన ఇంటి నిర్మాణంపై అభినందనలు తెలిపిన ఎమ్మెల్యేలు, దగ్గుపాటిలి,సురేంద్రబాబు, ఎంపీ పార్థసారథి,ఇతర ప్రజాప్రతినిధులు పల్లె నూతన ఇంటికి వెళ్లిన ఎమ్మెల్యేలు సురేంద్రబాబు, ఎమ్మెల్యే దగ్గుపాటి ,ఎంపీ పార్థసారథి,మాజీ జెడ్పీటీసీ రామలింగారెడ్డి తో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి ని పలువురు టీడీపీ కుటుంబ సభ్యులు,మీడియా ప్రతినిధులు,అధికారులు మర్యాద పూర్వకంగా కలసి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఇల్లు నిర్మాణం ఎంతో అద్భుతంగా ఉందని ప్రశంసించారు.ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపీ పార్థసారథి నీ ఆప్యాయంగా పలకరించిన మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,పల్లె నివాసానికి ఎమ్మెల్యేలు, ఎంపీ రావడంతో సందడి వాతావరణం నెలకొంది.



## గాలాయగూడెంలో రెవెన్యూ సదస్సు



**దెందులూరు డిసెంబర్ 28 నవభూమి** భూ సమస్యల పరిష్కారం కోసం సంబంధిత రైతులు ప్రజలు ప్రభుత్వ కార్యాలయం చుట్టూ తిరక్కుండా ప్రభుత్వ అధికారులే గ్రామాలకు వచ్చి భూ రెవెన్యూ సమస్యలు పరిష్కారం కోసం గ్రామ రెవెన్యూ సభలను నిర్వహిస్తున్నామని దెందులూరు తాసిల్దార్ బి సుమతి అన్నారు. శనివారం దెందులూరు మండలం గాలాయగూడెం గ్రామ లో శ్రీ నాగస్విని పేరంటాలమ్మ తల్లి ఆలయ ఆవరణలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పూజారి శ్రీనివాసరావు. టిడిపి సీనియర్ నేత వెన్నమనేని రాజా. గ్రామ తెలుగు యువత అధ్యక్షులు దోరేపల్లి రమేష్. మండల బిజెపి అధ్యక్షులు మండూరి బుజ్జి గోపాల్ గ్రామ రెవెన్యూ అధికారి నాగదుర్గ గ్రామస్తుల ఆధ్వర్యంలో రెవిన్యూ గ్రామ సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామంలో 20 మంది భూమికి సంబంధించిన సమస్యలు వినతిపత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## నీటి సమస్యను తీర్చిన సర్పంచి



**పుల్లల చెరువు** మండలం గంగవరం గ్రామం ఎస్సీ పాలెంలో నీటి సమస్య తీర్చిన సర్పంచ్ జన్నవరపు వెంకటరెడ్డి.తమకు తాగునీటి సదుపాయం కల్పించాలని ఇటీవల గ్రామస్థులు సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లగా ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని గ్రామంలో తాగునీటి సదుపాయం కల్పించేందుకు బోరు వేయించారు.దీంతో గ్రామస్థుల ఆనందానికి అంతులే కుండా పోయింది,చేసిన ఉపకారం ఎన్నడూ మరువలేనిదని వారు అన్నారు. ఎన్నో యేళ్ళుగా నీటి ఎద్దడితో అల్లాడి పోతున్న దళిత వాడ ప్రజల కష్టాలు తెలుసుకొని సర్పంచ్ నిధులతో మంచినీరు బోరు వేయించి నీటి సమస్య తీర్చినందుకు సర్పంచ్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత వాడ నాయకులు ప్రజలు పాల్గొన్నారు..

## మాడుగులలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం

**మాడుగుల డిసెంబర్ 28 నవభూమి** : మండల కేంద్రం మాడుగుల లో స్థానిక వేంకటేశ్వర స్వామి వారి ఆలయం వద్ద పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మూర్తి బాబు ఆధ్వర్యం లో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వేంకటేశ్వర స్వామి వారి ఆలయం వద్ద డ్రెయినేజీ లో పేరుకుపోయిన చెత్తను పైకి తీయించి మురికి కాలువలు శుభ్రం చేయించి క్లోరినేషన్ చేయించారు.అనంతరం ఎంపిడిఓ కె.అప్పారావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పారిశుధ్య నిర్మూలనకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.మన పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటేనే మన ఆరోగ్యం గా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమం లో సర్పంచ్ ఎడ్ల కళావతి , ఇన్చార్జి ఈఓపీఆర్డీ సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



### వైసీపీ ప్రభుత్వ పాపాలే...

# ప్రజలకు విద్యుత్ శాపం

◆ చార్జీల పెంపుకు సిఫార్సు చేసింది జగనే ◆ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

**పర్చూరు-డిసెంబర్ 28 (నవభూమి)** వైసిపి ప్రభుత్వ పాపాలే ప్రజలకు విద్యుత్ శాపంగా మారిందని అసమర్థుడికి అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడని,కూటమి ప్రభుత్వంపై వైసీపీ నేతలు ఇప్పటికైనా అసత్య ప్రచారాలు మానుకోవాలని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ మాజీ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు హితవుపలికారు. విద్యుత్ ఛార్జీలు పెరిగాయంటూ గగ్గోలు పెడుతున్న వైసిపి శ్రేణులకు ఆ శాపం...ఆ పాపం మీదేనని హెచ్చరించారు. విద్యుత్ ఛార్జీల పెంపు ప్రతిపాదన జగన్ హయాంలోనే జరిగిందని వైసీపీ అధికారంలో ఉన్నప్పుడే ఛార్జీలు పెంచాలని డిస్కంలు ఈఆర్సీని కోరాయని గుర్తు చేశారు. చార్జీలు పెంచాలంటూ డిస్కములకు సిఫార్సు చేసింది జగన్ కాదా అంటూ ఎమ్మెల్యే ఏలూరి ప్రశ్నించారు. జగన్ చర్యలతో విద్యుత్ వ్యవస్థ సర్వనాశనం అయిందన్నారు. ఐదేళ్ళు లో 10 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి 32 వేల కోట్ల భారం ప్రజలపై మోపింది నిజం కాదా అన్నారు. వైసీపీకి ధర్నాలు చేసే నైతికత లేదని గుర్తు చేశారు. విద్యుత్ చార్జీలు పెంచాలని ప్రతిపాదన చేసి.. వైసీపీ శ్రేణులతో ధర్నా చేయించడం తుగ్లక్ చర్య అన్నారు. గత పాలనలో విద్యుత్ రంగంపై జగన్ పెనుభారం మోపారన్నారు. ఈరంగంపై జగన్ దాదాపు రూ.లక్షా 30 వేల కోట్ల భారం వేశారని మండిపడ్డారు. సోలార్, విండ్ ఎనర్జీ పీపీఏలను రద్దు చేసి ఏపీకి 7 వేల మెగావాట్ల విద్యుత్ ను జగన్ అందుబాటులో లేకుండా చేశారని ఆయన తెలిపారు.విద్యుత్ చార్జీల పెంపుతో పాటు ట్రూఅప్ చార్జీలు అంటూ రూ20 వేల కోట్లు ప్రజలపై భారం మోపింది జగన్ రెడ్డేనని, ప్రజలపై భారం మోపిన జగన్ ఇంటి ముందే ధర్నాలు చేయాలన్నారు.విద్యుత్ ఛార్జీల పెంపుతో చంద్రబాబుకు ఎలాంటి సంబంధం లేదన్నారు. విద్యుత్ ఛార్జీల పెంపునకు గత వైసీపీ పాపాలే కారణమని... అప్పటి ప్రభుత్వమే విద్యుత్ కొనుగోలుకు ప్రతిపాదనలిచ్చిందని...స్వార్థంతోనే విద్యుత్ రంగాన్ని వైసీపీ నాశనం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ పెద్దలే మోసాలు చేసి.. ర్యాలీలు చేపట్టడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజా సమస్యలపై మాట్లాడే అర్హత జగన్?కు లేదన్నారు. జగన్ చేసిన పాపాలు కడిగేస్తూ.. రాష్ట్రాభివృద్ధికి చంద్రబాబు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రం శక్తివంతమైన, ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతోందన్నారు. 6 నెలలు తిరక్కుండానే ధర్నాలు అంటూ జగన్ నాటకాలు ఆడుతున్నారన్నారు. జగన్ లంచాలు, అసమర్థ నిర్ణయాల వల్ల కరెంట్ చార్జీల పెంపు రూపంలో ప్రజలపై భారం పడిందన్నారు. విద్యుత్ ఛార్జీలు పెంచిన జగన్ ఇంటి ముందు వైసీపీ నేతలు ధర్నా చేయాలన్నారు. 2014 చంద్రబాబు ప్రభుత్వంలో 22.5 మిలియన్ల లోటుతో పాలన ప్రారంభమైందని, 2019 నాటికి టిడిపి ప్రభుత్వం మిగులు విద్యుత్తును జగన్ రెడ్డి చేతిలో పెట్టిందని గుర్తు చేశారు. పోలవరం జలవిద్యుత్ కేంద్రం 2021కే పూర్తి చేయకపోవడం వల్ల రూ.4,737 కోట్ల నష్టం జరిగిందన్నారు. జెన్ కో విద్యుత్ ప్లాంట్లలో విద్యుత్ ఉత్పత్తి తగ్గిపోవడానికి విజయసాయిరెడ్డి సరఫరా చేసిన నాసిరకం బొగ్గు 8 హిందూజలకు చెందిన 10 ఎకరాలు జగన్ బినామీలు కొట్టేసి అందుకు బదులుగా విద్యుత్ ఉత్పత్తి చేయకపోయినా, ఈఆర్సీ వద్దన్నా.. రూ. 1400 కోట్లు హిందుజలకు ధారాదత్తం చేశారని తెలిపారు. అధిక వడ్డీ రేట్ల వల్ల రూ.10,892 కోట్లు నష్టం వచ్చిందన్నారు.సెకి ఒప్పందంలో జగన్ రూ.1750 కోట్లు లంచాలు పుచ్చుకున్నారని అమెరికా కోర్టులో కేసు నమోదు అయ్యిందని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. ఈ సెకి ఒప్పందం వల్ల విద్యుత్ సంస్థలకు ఏడాదికి రూ.3850 కోట్లు మొత్తం 30 ఏళ్లకు లక్ష కోట్లు వినియోగదారులపై భారాలు మోపారన్నారు. జగనే విద్యుత్ చార్జీలు పెంచి ఆయనే ధర్నాలు చేయడం ప్రజలను మోసగించడమే నని చెప్పారు. నేడు రాష్ట్రంలో 20 వేల మెగా వాట్ల విద్యుత్ సామర్థ్యం గల విద్యుత్ ప్లాంట్లు చంద్రబాబు పాలనలో నిర్మించినవే. ఇందువల్లనే రైతులకు ఉచిత విద్యుత్ ఇవ్వగలుగుతున్నామని గుర్తు చేశారు. విద్యుత్ ఛార్జీల పేరుతో షాకులు ఇచ్చి... శోకాలు పెట్టడం జగన్ కే చెల్లిందన్నారు. జగన్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజలను అన్ని రకాలుగా మోసగించడం వల్లే ప్రజలు 11 సీట్లకు పరిమితం చేశారని,ఇకనైనా జగన్ తీరు మార్చుకొని ప్రజలను మోసగించే చర్యలకు పాల్పడవద్దని హితవు పలికారు.



## పోలీస్ లాంచనాలతో ఏఎస్సై కొండయ్య అంతిమ యాత్ర

**బాపట్ల-నవభూమి:**బాపట్ల పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఎఎస్సైగా విధులు నిర్వహి స్తున్న దాసరి కొండయ్య ఈనెల 25వ తేదీన బుధవారం ప్రమాదవశాత్తు మృతి చెందారు.దాసరి కొండయ్య మృతి పట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి సంతాపం తెలియజేశారు. దాసరి కొండయ్య పార్థివ దేహాన్ని శనివారం చీరాల పట్టణం ఆనందపేటలోని వారి స్వగృహంలో చీరాల 2వ పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నాగభూషణం,బాపట్ల పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ అహ్మద్ జానీ,వెల్ఫేర్ ఆర్.ఐ శ్రీనివాసరెడ్డి ఇతర పోలీసు అధికారులు,సహ ఉద్యోగులు పూలమాలలు వేసి సంతాపం తెలియజేశారు.దాసరి కొండయ్య 1982 సంవత్సరంలో కానిస్టేబుల్‌గా పోలీస్ శాఖలోకి ప్రవేశించి ఉమ్మడి గుంటూరు జిల్లాలో అనేక పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించి ఎఎస్సైగా పదోన్నతి పొంది ప్రస్తుతం బాపట్ల పట్టణ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ అకాలముగా స్వర్గస్తులైనారు.ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని,వారి కుటుంబ సభ్యులకు జిల్లా ఎస్పీ తుషార్ డూడి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆయన కుటుంబానికి పోలీస్ శాఖ అండగా ఉంటుందని,శాఖాపరంగా కుటుంబానికి రావాల్సిన అన్ని రకాల పరిహారాలు,రాయితీలు సకాలంలో అందించడానికి కృషి చేస్తామని ఎస్పీ తెలిపారు.తీవ్ర శోకసంద్రంలో వున్న దాసరి కొండయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి, దగ్గరుండి పోలీస్ శాఖ అధికార లాంఛనాలతో పార్థివ దేహానికి అంత్యక్రియలు నిర్వహించాలని చీరాల 2వ పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నాగభూషణం,బాపట్ల పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ అహ్మద్ జానీలను ఎస్పి ఆదేశించారు.జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు ఎఎస్సై పార్థివ దేహానికి పోలీస్ అధికారులు పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు.దాసరి కొండయ్య కుటుంబ సభ్యులకు మట్టి ఖర్చుల నిమిత్తం వారి కుటుంబ సభ్యులకు రూ.25,000 నగదును వెల్ఫేర్ ఆర్.ఐ శ్రీనివాసరెడ్డి అందజేశారు.అనంతరం శృంగారపేట సమీపంలోగల స్మశాన వాటికలో పోలీస్ శాఖ అధికార లాంఛనాలతో ఏఎస్సై కొండయ్య పార్థివ దేహానికి అంత్యక్రియలు నిర్వహించారు.






# కెప్టెన్ విజయ్ కాంత్ చిత్రపటానికి ఘన నివాళులు

## ముత్తుకూరు బస్టాండ్ రోడ్డు మార్జిన్ షాప్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదానం





**నెల్లూరు,డిసెంబర్ 28,(నవ భూమి)::**కెప్టెన్ విజయ్ కాంత్ ప్రథమ వర్ధంతి సందర్భంగా ముత్తుకూరు బస్టాండ్ రోడ్ మార్జిన్ షాప్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలోని ముత్తుకూరు బస్టాండ్ దగ్గర ఉన్న రోడ్ మార్జిన్ షాప్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు ముసునూరు సుబ్బారావు,అధ్యక్షులు నారాయణ,అబ్దుల్ షేక్,ఆలగ రాజ,సభ్యులందరూ పాల్గొని.. కెప్టెన్ విజయ్ కాంత్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ముత్తుకూరు బస్టాండ్ రోడ్ మార్జిన్ షాప్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు ముసునూరు సుబ్బారావు మాట్లాడుతూ తమిళనాడు ప్రాంతంలో నిరుపేదలకు అండగా ఉంటూ.. సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ.. నిరుపేదల గుండెల్లో కెప్టెన్ విజయ్ కాంత్ స్థానాన్ని సంపాదించుకున్నారని సేవలను కొనియాడారు. కెప్టెన్ విజయ్ కాంత్ ప్రథమ వర్ధంతి సందర్భంగా సుమారు 500 మందికి అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించామన్నారురాబోయే రోజుల్లో ముత్తుకూరు బస్టాండ్ రోడ్ మార్జిన్ షాప్ అసోసియేషన్ సభ్యులందరితో కలిసి మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ముత్తుకూరు బస్టాండ్ రోడ్ మార్జిన్ షాప్ అసోసియేషన్ సభ్యులు,అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# ట్రేడ్ యూనియన్‌ను బలోపేతం చేయండి

## వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంతను సన్మానించిన ఓబిరెడ్డి

**అనంతపురం, డిసెంబర్ 28 : నవభూమి** జిల్లాలో ట్రేడ్ యూనియన్ ను బలోపేతం చేయాలని వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఓబిరెడ్డి కి సూచించారు.వైసిపి ట్రేడ్ యూనియన్ విభాగం అనంతపురం జిల్లా నియమితులైన ఓబిరెడ్డి శనివారం వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామి రెడ్డిని ఆయన స్వగృహంలో కలసి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా అనంత వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ వైసీపీ జెండాలోనే కార్మిక కలిగి ఉందన్నారు.కూటమి పాలనలో అన్ని వర్గాల కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని వైసీపీ తరపున ఆయా వర్గాలకు బాసటగా నిలవాలని సూచించారు.పార్టీలో కష్టపడిన వారికి తప్పకుండా గుర్తింపు ఉంటుందని అనంత తెలియజేశారు.కార్యక్రమంలో కార్పొరేటర్లు సంపంగి రామాంజనేయులు,సైఫుల్లా బేగ్,కమల్ భూషణ్,నరసింహులు,నాయకులు చింతకుంట మధు,నాగార్జున రెడ్డి,కొర్రపాడు హుస్సేన్ పీరా,చిరంజీవి,బెస్త తిరుపాలు, మహేష్,సతీష్,దివాంజీ, నాగేంద్ర,సాకే మురళి, రామంజినేయులు ,రాయుడు తదితరులు పాల్గొన్నారు.



# షెడ్యూల్ కులాల కులగణనపై సామాజిక తనిఖీ

**బాపట్ల – నవభూమి :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 31వ తేదీ వరకు షెడ్యూలు కులాల కులగణనపై సామాజిక తనిఖీ నిర్వహించి,అభ్యంతరాలు స్వీకరిస్తామని జిల్లా కలెక్టర్ వెంకట మురళి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.షెడ్యూలు కులాల కులగణన వివరాలను గ్రామ,వార్డు సచివాలయాల్లో ప్రదర్శించామని దీనిపై వచ్చే అభ్యంతరాలను వచ్చే 6వ తేదీ వరకు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తామన్నారు. కుల గణన తుది వివారాలను వచ్చే నెల 10న సచివాలయాల్లో ప్రదర్శిస్తామని తెలిపారు.కులగణనపై వచ్చిన అభ్యంతరాలు,ఫిర్యాదులు మూడు దశల్లో తనిఖీలుంటాయన్నారు.పేరు,ఆధార్ నెంబరు,పుట్టిన తేది,వయస్సు,ఉపకులం,మరుగుదొడ్డి,త్రాగునీటి సౌకర్యాలు,విద్యార్హత, వృత్తి,వ్యవసాయం వంటి వివరాలను సచివాలయాల్లో ప్రదర్శిస్తారని వివరించారు.పౌరులు నుంచి వచ్చిన అభ్యంతరాలను వి.ఆర్.ఓ క్షేత్ర స్థాయిలో వాస్తవాలను పరిశీలించి, ఆర్.ఐకి నివేదిస్తారన్నారు.వీటిని ఆర్.ఐ పరిశీలించి తహశీల్దారుకి సమర్పిస్తారు.అనంతరం తహశీల్దారు,విఆర్ఓ,నివేధికలలోని వివరాలను పరిశీలించి,తుది ఆమోదం తెలిపి,వివరాలు భద్రపరుస్తామని తెలిపారు.ఈ వివరాల్లో ఖచ్చితత్వాన్ని పెంపొందించేందుకు సహాయ సాంఘిక సంక్షేమ అధికారులతో 50 మంది వివరాలను తనిఖీ చేస్తారని,సామాజిక తనిఖీ విధానాన్ని జిల్లా కలెక్టరు,ఆర్డీఓలు,ప్రత్యేక అధికారులు పర్యవేక్షిస్తారని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# ఏ దిమ్ ఆఫ్ ఫ్యాషన్ రజిని కలెక్షన్స్‌లో ఆఫర్లే ఆఫర్లు

## ఘనంగా రజిని కలెక్షన్స్ 10వ వార్షికోత్సవం

## ఏదిమ్ ఆఫ్ ఫ్యాషన్ రజిని కలెక్షన్స్‌ను ఆదరిస్తున్న కస్టమర్లకు ధన్యవాదాలు

## ఏదిమ్ ఆఫ్ ఫ్యాషన్ రజిని కలెక్షన్స్ అధినేత నాగేశ్వరావు

**నెల్లూరు,డిసెంబర్ 28,(నవభూమి)::**నెల్లూరు నగరంలోని స్టోన్ హౌస్ పేట ప్రాంతంలో ఆంధ్ర బ్యాంక్ ఎదురుగా ఉన్న ఏ దిమ్ ఆఫ్ ఫ్యాషన్ రజిని కలెక్షన్స్ ప్రారంభించి 9 సంవత్సరాలు ద్విజయంగా పూర్తి చేసుకొని.. 10వ సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా ఏ దిమ్ ఆఫ్ ఫ్యాషన్ రజిని కలెక్షన్స్ లో వస్త్రాలపై డిస్కౌంట్ అందిస్తున్నామని.. ఈ అవకాశాన్ని నెల్లూరు నగర ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఏ దిమ్ ఆఫ్ ఫ్యాషన్ రజిని కలెక్షన్స్ అధినేత నాగేశ్వరరావు కోరారు.ఈ సందర్భంగా –ఏ దిమ్ ఆఫ్ ఫ్యాషన్ రజిని కలెక్షన్స్ నాగేశ్వరావు మాట్లాడుతూ ఏ దిమ్ ఆఫ్ ఫ్యాషన్ రజిని కలెక్షన్స్ ను ప్రారంభించి 9 సంవత్సరాలు పూర్తయిందని.. రజిని కలెక్షన్స్ ను ఆదరిస్తున్న కస్టమర్ అందరికీ పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. 10వ సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా రజిని కలెక్షన్స్ లో శారీస్,రెడీమేడ్స్, డ్రెస్ మెటీరియల్స్,కిడ్స్ వేర్ పై డిస్కౌంట్లు అందుబాటులో ఉన్నాయన్నారు.అంతేకాకుండా నూతన సంవత్సరం,సంక్రాంతి పండుగలకు ప్రత్యేకమైన ఆఫర్లు అందిస్తున్నామని.. ఏ దిమ్ ఆఫ్ ఫ్యాషన్ రజిని కలెక్షన్స్ ను సందర్శించి ఆదరించాలని కోరారు.






# హోరా హోరీగా బీచ్ ఉమెన్స్ వాలీబాల్





**ఉప్పలగుప్తం –నవభూమి:** ఎస్ యానాం బీచ్ వాలీ బాల్ పోటీలను అయితా బత్తుల ఆనందరావు ఆధ్వర్యంలో ఘనంగా జరుగుచున్నవి శనివారం రాష్ట్ర మంత్రులు జ్యోతి ప్రజవలనం చేసి ప్రారంభించిన మంత్రులు నిమ్మల రామ నాయుడు, వాసంశెట్టి సుభాష్.., అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, మెట్ల రమణబాబు,, పిచ్చెట్టి చంద్రమౌళి, బీచ్ వాలీబాల్ ఆర్గనైజషన కమిటీ సభ్యులు. పలచోళ్ళ పద్మనాభం, లంకె భీమరాజు, అయితా బత్తుల రాజశేఖర్, డిసి చైర్మన్ దంగేటి చిట్టిబాబు, దేశం శెట్టి లక్ష్మీనారాయణ, అరిగెల నానాజీ, వెస్ట్ బెంగాల్ మధ్య పోరు కొనసాగాయి.

# మెరుగైన బోధన అందించాలి



**ఒంగోలు–నవభూమి:** సంక్షేమ వసతి గృహాల్లో ఉంటున్న విద్యార్థులకు మెరుగైన బోధన అందించాలని కలెక్టర్ తమీమ్ అన్సారియా సంబంధిత అధికారులను ఆదేశించారు. వారి ఆరోగ్య సంరక్షణకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. స్థానిక ప్రకాశం భవన్‌లో శుక్రవారం సంక్షేమ శాఖ అధికారులు, వసతి గృహ సంక్షేమ అధికారులు, ఇతర సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. 2024–25 విద్యాసంవత్సరంలో పదో తరగతి, ఇంటర్‌లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఆ దిశగా ఇప్పటికే రూపొందించిన కార్యాచరణ ప్రణాళిక, ప్రత్యేక శిక్షణ తరగతుల నిర్వహణపై దృష్టి సారించాలన్నారు. విద్య, ఆరోగ్య భద్రతకు సంబంధించి విద్యార్థుల నుంచి ఒక్క ఫిర్యాదు వచ్చినా సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ప్రతినెలా ఆరోగ్య పరీక్షలు చేస్తూ పక్కాగా రికార్డులు నిర్వహించాలని సూచించారు. వసతి గృహాల్లో ట్యూటర్స్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. హాస్టళ్లలో పారిశుధ్య నిర్వహణ కోసం పంచాయతీ, మునిసిపాలిటీల నుంచి ప్రత్యేకంగా సిబ్బందిని కేటాయించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. హాస్టల్ భవనాల మరమ్మతులు, కొత్తవి ఏర్పాటు కోసం రూ.24 కోట్ల డీఎంఎఫ్ నిధులకు తాను అనుమతి ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. సమావేశంలో సంక్షేమశాఖ అధికారులు లక్ష్మానాయక్, అంజల, పార్థసారధి, అర్చన, డీఎంహెచ్‌వో వెంకటేశ్వర్లు, డీసీహెచ్ఎస సూరిబాబు, నగర కమిషనర్ వెంకటేశ్వరరావు, డీపీవో వెంకటనాయుడు, సాంఘిక సంక్షేమ గురుకుల విద్యా సంస్థల జిల్లా కోఆర్డినేటర్ జయ పాల్గొన్నారు.జనవరిలోపు మరమ్మతులను పూర్తిచేయాలి మెరుగైన బోధన అందించాలి సంక్షేమ వసతి గృహాల మరమ్మతులను జనవరి ఆఖరు నాటికి పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఆమె ఇంజనీరింగ్ అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. సకాలంలో పనులు పూర్తి చేయడంతోపాటు నాణ్యతను కూడా పర్యవేక్షించాలన్నారు. ఇతర ఇంజనీరింగ్ విభాగాలకు శాఖాపరమైన పనులు ఉన్నందున సమగ్ర శిక్ష అభియాన్‌కు కనిగిరి, గిద్దలూరు, మార్కాపురం నియోజకవర్గాల్లోని వసతి గృహాలను, ఏపీఈడబ్ల్యూఐడీసీకి మిగిలిన నియోజకవర్గాల్లోని వసతి గృహాలను కేటాయించారు.